DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 28-03-2026

## రాములోరికళ్యాణం.. ఎంతోకమనీయం..!!

- సీతారాములకళ్యాణానికి అశే ష భక్తజనం..ధ
- కాటాపురంలో అంగరంగవైభ వంగా సీతారాముల పెళ్లి..
- ముఖ్యఅతిథులుగాసర్పంచు దిడ్డిమొహన్ రావు,ఉపసర్పం చు పాలకుర్తిబాబు
- ఆలయ కమిటి చైర్మెన్,,వైస్ చైర్మెన్, కమిటిసబ్యులుసేవలు

5



# భద్రాద్రిలో లోకకల్యాణం..

భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీసమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది.

- భద్రాచలం, మార్చి 27 డిడి9 వార్త

## నేత్రపర్వంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

సతీసమేతంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
రూ. 351 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
భక్తజన సంద్రమైన దక్షిణ అయోధ్య
అంగరంగ వైభవంగా మిథిలా స్టేడియంలో సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవం
పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయం
రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు
త్రాగునీరు – అన్నప్రసాదం – వైద్య శిబిరాలు
పకడ్బందీగా నిర్వహించిన అధికారులు
భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
భద్రాచలంలో మకాం వేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు
రామానామ స్మరణతో మార్మోగిన భద్రాచలం
ఎండ వేడికి చల్లటి పానకం మజ్జిగ తో సేద తీరిన భక్తులు

2





## మేడారంలో రూ.200 కోట్ల స్కాం..
## పూజారి కొడుకు ప్రమాదానికి మంత్రి సీతక్కదే బాధ్యత..

- రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి
- సీతక్క, కాంగ్రెస్ సర్కారు వనదేవతలనూ వదల్లేదని ఆగ్రహం
- మంత్రి పొంగులేటితో కలిసి రూ.200 మింగేశారని ఆరోపణ
- మంత్రుల అవినీతికి బాలుడు కాళ్లు విరిగిపోయాయని మండిపాటు

7



## ఆదివాసిల హక్కుల యోధుడు కుంజ రాము

ఆదివాసి లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపకుడు

అడవి బిడ్డల రక్షకుడిగా సేవలందించిన రాము

8









# భద్రాద్రిలో లోకకల్యాణం..

- నేత్రపర్వంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం
- సతీసమేతంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన

సీఎం రేవంత్ రెడ్డి

- రూ. 351 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- భక్తజన సంద్రమైన దక్షిణ అయోధ్య
- అంగరంగ వైభవంగా మిథిలా స్టేడియంలో సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవం
- పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయం
- రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు
- త్రాగునీరు – అన్నప్రసాదం – వైద్య శిబిరాలు
- పకడ్బందీగా నిర్వహించిన అధికారులు
- భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- భద్రాచలంలో మకాం వేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- రామానామ స్మరణతో మార్మోగిన భద్రాచలం
- ఎండ వేడికి చల్లటి పానకం మజ్జిగ తో సేద తీరిన భక్తులు



**భద్రాచలం, మార్చి 27 డిడి9 వార్త :**

భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీసమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి వారికి అమ్మ వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిథిలా స్టేడియంలో శ్రీరామచంద్రస్వామి కి సీతమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణం కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం సర్వాంగ సుందరంగా రంగురంగుల పూలతో అలంకరించి అందరిచూపు ఆలయ అలంకారం వైపు చూపు తిప్పుకునేంతగా అందంగా ముస్తాబు చేశారు, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంత కుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# పాలకుర్తి నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి మార్చి 27(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి పండుగను ఘనంగా నిర్వహించారు సందర్భంగా స్థానిక గ్రామ ప్రజలు ఉత్సవా కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ సీతారాముల కళ్యాణంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలందరికి శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు SRR ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా



నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న ఆయన రాష్ట్ర ప్రజలందరికీ శాంతి సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# "జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగిన వెంకటాపురం..

- **భక్తిశ్రద్ధల నడుమ శ్రీరామనవమి వేడుకలు..**
- **ఊరేగింపులు, అన్నదానాలతో విజయవంతమైన శ్రీరామనవమి..**

**మార్చ్ 27 డిడి 9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత ఘనంగా, భక్తి పారవశ్యంతో నిర్వహించబడ్డాయి . మండల కేంద్రం మొత్తం పండగ వాతావరణం లో మునిగిపోయి ప్రతి వీధి ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. ఆలయాలను విద్యుత్ దీపాలతో పుష్పాలతో అద్భుతంగా అలంకరించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం వేళలో ఆలయాల్లో సుప్రభాత సేవలు, ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. మండల కేంద్రంలో హై స్కూల్ వద్ద, అప్పలవారి వీధిలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీరాముడు, సీతమ్మవారికి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా హాజరై, హారతులు పట్టి భక్తి భావంతో పాల్గొన్నారు. ఆలయాల ప్రాంగణం మొత్తం జైశ్రీరామ్ నినాదంతో మార్మోగింది. మొత్తంగా వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీరామన ఉత్సవాలు అత్యంత విజయవంతంగా, శాంతిభద్రతల మధ్య భక్తి శ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు ప్రాంత ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తూ అందరికీ మరపురాని అనుభూతిని అందించాయి.








# కళ్యాణ మహోత్సవంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం..

- **పాల్గొన్న బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు గంప..**
- **బి.ఆర్.ఎస్ ములుగు జిల్లా నాయకులు గుడవర్తి..**

**మార్చ్ 27 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో హైస్కూల్ వీధిలో గల స్వామివారి కల్యాణ మండపంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు గుడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రుల కీర్తిశేషులు గౌడవర్తి శ్రీమన్నారాయణ, కీర్తిశేషులు సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం, అన్నప్రసాదం నిర్వహించారు.పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు కూడా ప్రసాదం అందేలా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు, యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, నామనసాయి, కిరణ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులభద్రత వలయంలో సీతారాముల కళ్యాణం,,,!!

- **ఇటు తాడ్వాయి అటు మేడా రంలో ఎస్సైల ఆధ్వర్యంలో భద్రత,,,**
- **మండలవ్యాప్తంగా పర్యటించి నపోలీసులు,,,**
- **ప్రశాంతంగా ముగిసిన రాము లోరికళ్యాణం,,,**
- **పోలీసులరాకతో ఎక్కడొల్లు అక్కడె గప్ చుప్,,,**

**ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి 27**

సీతారాముల కళ్యాణం అంతా టాజరుగుతుంది ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు

తాడ్వాయి మందలవ్యాప్తంగా పోలీసులు పర్యటించి అప్రమత్తం చేశారు ఇటు తాడ్వాయి ఎస్సె అటు మేడారం ఎస్సై అద్వర్యంలో పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు,,,కాటాపురం సందర్శించారు రామాలయం వద్దకు చేరుకుని పరశీలించారు ఎస్సైజగదీష్ అద్వర్యంలో గ్రామస్తులతో మాట్లాడారు హర్పంచుదిడ్డిమోహన్ రావు, ఉపహర్పంచు పాలకుర్తి బాబు మరికొందరు గ్రామస్తులతో మాట్లాడారు ఇక్కడ ఇంతపెద్దగా జూరుగుతుందా కాటాపురం అంటెమామూలుగా ఉంటుందనుకున్నాం మండలంలోనె పెద్దగ్రామం అనితెలిపారు ఆశ్చర్యంగా ఉందన్నారు మీరు కొత్తగా వచ్చారుకథా అలాగే అనిపెస్తుంది సార్ అనిగ్రామస్తులు కొందరు అన్నారు ఇంకాచాలా మందిరాలేదు పొలం పనులకు పోయారు ఈగ్రౌండంతా నిండుతుంది ఇక్కడా సీతారాముల ఉత్సవం బాగా ఉంటుందన్నారు





# మురుమూరు గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**వాజేడు, మార్చి 27 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని మురుమూరు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ కార్యక్రమం వైభవంగా జరిగింది.

పూజారుల ఆధ్వర్యంలో శ్రీరాముడు, సీతమ్మవారి కళ్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావంతో దర్శించుకున్నారు. పుష్పాలతో సుందరంగా అలంకరించిన కళ్యాణ మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

భక్తులు నైవేద్యాలు సమర్పించి కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. పెద్దలు, యువత కలిసి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామంలో ఐక్యత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచింది.

# జన్ విశ్వాస్ సవరణ బిల్లుపై గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జనగామ మార్చి 27(డిడి 9వార్త ) బ్యూరో**

జన్ విశ్వాస్ (సవరణ) బిల్లుపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గళమెత్తారు. వ్యాపార సౌలభ్యం పేరుతో తీసుకొస్తున్న ఈ బిల్లులో పలు కీలక నిబంధనలను డీక్రిమినలైజ్ చేయడం వల్ల నియంత్రణ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ అమలు విధానాలు బలంగా లేకుండా చట్టపరమైన శిక్షలను తగ్గించడం వల్ల ఉల్లంఘనలు పెరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, కార్మిక హక్కుల వంటి కీలక రంగాలు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యాపారాలకు అనుకూలత కల్పించడమే కాకుండా ప్రజల హక్కులు, భద్రతను కాపాడే బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఇలాంటి కీలక సవరణలపై విస్తృత చర్చ జరిపి, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.



# గోటి తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం..

**మార్చ్ 27 డిడి 9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మండల కేంద్రంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సంప్రదాయ బద్ధంగా జీలకర్రబెల్లం తలంబ్రాలు ఘనంగా నిర్వహించబడినవి. గోటితో ఒలిచిన తలంబ్రాలు పట్టు వస్త్రాలతో అలంకరించిన స్వామివారి ఉత్సాహ విగ్రహాలు భక్తుల హర్షద్వానాల మధ్య ఊరేగింపుగా బయలుదేరి, మండల కేంద్రంలో హై స్కూల్ వీధిలో గల స్వామివారి కల్యాణ మండపానికి చేరుకున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు సమర్పించారు. జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిపోయాయి.



# సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో

**జనగామ మార్చి27( డిడి9) వార్త**

శ్రీరామ నవమి వేడుకల్ లోపాల్గొన్న గౌరవనీయులు పెద్దలు అభివృద్ధి ప్రదాత జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు. 29 వ వార్డు 30 వ వార్డు శ్రీ సమగర మోచి కుల సంఘం నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవములో భక్తులతో కలిసి పూజా తదుపరి మహా అన్నదానం కార్యక్రమాలలో పాల్గొని, సీతారాముల ఆశీస్సులు అందుకున్నారు. పట్టణ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు బాడీ నంబర్స్ సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్. కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు. మాజీ కౌన్సిలర్లు. BRS మండలము పట్టణము సీనియర్ నాయకులు.BRS సీనియర్ యూత్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు



# గ్రామ గ్రామాన ఘనంగా రాములోరి కళ్యాణం

**గోవిందరావుపేట, మార్చి 27 ( డి డి 9 వార్త ):**

మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయాలు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, గ్రామాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య శ్రీ రామసీతల దివ్య కళ్యాణాన్ని నిర్వహించగా, ఈ వేడుకను తిలకించేందుకు గ్రామ ప్రజలు తరలివచ్చారు. మహిళలు మంగళహారతులతో పాల్గొనగా, యువత భక్తి గీతాలు ఆలపిస్తూ కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడం ద్వారా గ్రామాల్లో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెరుగుతాయని తెలిపారు. మండల వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# సీతారాముల కళ్యాణంలో ముఖ్య అతిథిగా డీసీపీ రాజా మహేంద్ర నాయక్

**జనగామ మార్చ్ 27(డిడి9) వార్త**

ఉమామహేశ్వర దేవాలయం అయ్యగారు సాంబమూర్తి శర్మ దంపతులకు డిసిపి చేత ఘన సన్మానం.

ఉమామహేశ్వర దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ , ఆలయ పూజారి గంగు సాంబమూర్తి శర్మ బ్రాహ్మణ దంపతులకి బట్టలు పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది.



# వల్మీడిలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

**పాలకుర్తి మార్చి 25(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలం వల్మీడి గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు పుస్తె మెట్టెలు సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# ఇబ్రహీంపూర్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**జనగామ , మార్చి 27(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లింగాల జగదీష్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పవిత్ర వేడుకలో, గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింత నరేష్, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, లింగాల వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అన్నదానం ఏర్పాటు అనంతరం స్వామివారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ మహోత్సవం విజయవంతంగా ముగిసింది.



# గోదావరిలో మునిగిపోతున్న యువకుడి ప్రాణాలు కాపాడిన డి ఆర్ ఫ్ బృందం

- **స్పందించిన పోలీసులు, ఈతగాళ్లు.. ఎస్పీ రోహిత్ రాజు ప్రశంసలు**

**భద్రాచలం మార్చి 27 డిడి9 వార్త**

భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల వేళ గోదావరి తీరంలో పెను ప్రమాదం తప్పింది. పుణ్యస్నానాల కోసం నదిలోకి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతున్న ఒక యువకుడిని జిల్లా విపత్తు ప్రతిస్పందన దళం చాకచక్యంగా రక్షించింది.

వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన ఉదయ్ అనే యువకుడు శ్రీ రామనవమి సందర్భంగా భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో గోదావరి నదిలో స్నానానికి దిగి, నీటి ప్రవాహ వేగానికి అదుపు తప్పి లోతులోకి వెళ్ళిపోయారు. గమనించిన అక్కడి భక్తులు కేకలు వేయడంతో, వెంటనే విధుల్లో ఉన్న డిడి ఆర్ ఫ్ సిబ్బంది మరియు స్థానిక ఈతగాళ్లు అప్రమత్తమయ్యారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా నదిలోకి దూకి, కొన ఊపిరితో ఉన్న ఉదయ్‌ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం ప్రాథమిక చికిత్స అందించి, అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిడి ఆర్ ఫ్ బృందం ఒక ప్రాణాన్ని కాపాడటంపై స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి సాహసం ప్రదర్శించిన ఆర్ఎస్సై సుమంత్, కానిస్టేబుళ్లు రమేష్, వినోద్ కుమార్, రాజేష్, ఫరీద్ బాబు, జమలయ్య, సాయి ఫణీంద్ర, అనిల్ కుమార్లను ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. విపత్తు సమయాల్లో పోలీసులు ప్రజలకు అండగా ఉంటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# నేడు భద్రాద్రి రామయ్య మహా పట్టాభిషేక మహోత్సవం

- **సీతారాముల కల్యాణ మహోత్సవం అనంతరం నేడు ఘనంగా మహా పట్టాభిషేకం**
- **ధర్మం, సత్యం విజయానికి ప్రతీకగా శ్రీరాముని పట్టాభిషేకం**
- **పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాలు, రత్నాభరణాలతో దివ్య అలంకరణ**
- **ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల**
- **రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ**
- **భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు**
- **గట్టి భద్రతా ఏర్పాట్లు చేసిన అధికారులు**
- **రామనామ స్మరణతో మార్మోగుతున్న భద్రాద్రి క్షేత్రం**
- **మహా పట్టాభిషేకంతో భక్తి పరవశంలో భద్రాచలం**

**భద్రాచలం,మార్చి 27,(డిడి9 వార్త):**

దక్షిణ అయోధ్యగా ఖ్యాతిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం లో శ్రీరామ నవమి ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. సీతారాముల కల్యాణ మహోత్సవం అనంతరం నేడు నిర్వహించబడుతున్న మహా పట్టాభిషేకం భక్తులకు దివ్యానుభూతిని అందిస్తూ, క్షేత్రాన్ని భక్తి పరవశంలో ముంచెత్తుతోంది.

శ్రీరాముని పట్టాభిషేకం ధర్మం, సత్యం విజయానికి ప్రతీకగా భావించబడుతుంది. అరణ్యవాసం, రాక్షస సంహారం అనంతరం అయోధ్యకు తిరిగి చేరిన శ్రీరాముడు రాజ్యాభిషేకం పొందిన ఈ మహోన్నత ఘట్టాన్ని స్మరించుకుంటూ భద్రాద్రిలో ప్రతి సంవత్సరం ఈ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ వేడుక భక్తులలో నైతిక విలువలను, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని మరింత బలపరుస్తోంది.





మిథిలా వేదికపై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది. పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాల సమర్పణ, రత్నాభరణాలతో దివ్య అలంకరణ వంటి కార్యక్రమాలు భక్తులకు కన్నుల పండువగా నిలుస్తున్నాయి. స్వామివారి దివ్య దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలివచ్చి భద్రాద్రిని ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చేశారు.

ఈ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. గవర్నర్ రాక దృష్ట్యా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, ప్రసాద పంపిణీ కేంద్రాలు, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు.

రామనామ స్మరణతో మార్మోగుతున్న భద్రాద్రి క్షేత్రం, మహా పట్టాభిషేక మహోత్సవంతో భక్తి పరవశంలో మునిగిపోయింది.





# రమణీయం...కమనీయం...రాములోరి కళ్యాణం

- పర్ణశాలలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం
- రామయ్య నడిచిన నేల పర్ణశాల
- వనవాసం చేసింది ఈ నేల మీదే
- శ్రీరాముని కళ్యాణ మహోత్సవం భక్తులకు మహా పర్వదినం
- అపురూపం... ఆదర్శం... వివాహ ఘట్టం
- కిక్కిరిసిన భక్తజనం శ్రీరామ నామస్మరణతో మారుమోగిన పర్ణశాల

**దుమ్ముగూడెం,మార్చ్ 27,(డిడి 9 వార్త):**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంశ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానానికి అనుసంధాన మైనటువంటి పర్ణశాలలో శ్రీ సీతా రామచంద్రస్వామి వివాహ ఘట్టం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహం అపురూపం ఆదర్శం. శ్రీరాముడు మర్యాద పురుషోత్తము డు సకల గుణాభీదేయుడు అయో ధ్యాపతి దశరథుని పుత్రునిగా ఈ పృథ్వి మండలాన్ని ఏలిన జగదబి దేయుడు శ్రీరాముడు. శ్రీరామ అని నోరార పలికితే సకల పాపాలు తొ లగుతాయని భక్తుల నమ్మకం అట్టి శ్రీరాముని కళ్యాణ మహోత్సవం మనందరికీ మహా పర్వదినం.

**అభిజిత్ లగ్నమందు .....**

శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 10 నిమిషాలకు అభిజిత్ లగ్నమందు వేద పండితుల మం త్రోచ్చారణ మధ్య సీతారాముల శిరస్సులపై బెల్లం జీలకర్ర ఉంచి వివాహ వేడుకను అత్యంత వైభవ పేతంగా జరిపించారు. అనంతరం సీతమ్మవారికి మాంగల్య ధారణ చేశారు. సీతారాముల వారిని వధూవరులుగా చూసి భక్తులు తరించారు. సీతారాముల కల్యా ణాన్ని కనులారా వీక్షించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో కోలాహ లంగా పర్ణశాల పురవీధుల్లో ఊరే గించుకుంటూ గర్భగుడి వద్దకు తీసుకెళ్లారు.

**భక్తులకు అక్షింతల కొరకు ప్రత్యేక కౌంటర్..**

కళ్యాణ వేదిక వద్ద అక్షింతలను భక్తులకు అందజేయడం వలన తొక్కిసలాట వంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో సీతారా ముల అక్షింతల కొరకు గుడిలో ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కౌంటర్ వద్దనే క్యూ లైన్ లో భక్తులకు అక్షిం తలు అందజేస్తున్నారు.

**కళ్యాణ వేదిక వద్ద చలువ పందిళ్లు...**

పర్ణశాలలో కళ్యాణ వేదికను పూ లమాలలతో ఘనంగా అలంకరిం చారు. కళ్యాణ వేదిక ప్రాంగణం తో పాటు పురవీధుల్లో కూడా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఎండ వేడిని తట్టుకునేందుకు భక్తులకు కూలర్లను ఏర్పాటు చేశారు.

**పంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు ఆధ్వర్యంలో...**

పర్ణశాల సర్పంచ్ ఖాదర్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మంచినీరు సౌకర్యం మరుగుదొడ్ల సౌకర్యం చలువ పందిళ్ళతోపాటు భక్తులకి ఏ విధమైనటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌక ర్యాలను కల్పించారు.

దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పె క్టర్ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది రెండు రోజుల నుంచి భక్తులు ఎటువంటి భద్రత సమస్యలు రాకుండా వాహన పార్కింగ్ విషయంలో గాని కళ్యాణ వేదిక వద్ద గాని స్వామివారిని పు రవీధుల్లో ఊరేగించినప్పుడు గాని కౌంటర్ల వద్ద అక్షంతలు అందజేసే విషయంలో గాని పోలీసులు చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో వేద పండితులు ఆలయ ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ పంచాయతీ సర్పంచి వాగే ఖాదర్ బాబు ఉప సర్పంచ్ శ్రీధర్ దు మ్మగూడెం సీఐ వెంకటప్పయ్య మరియు వార్డు సభ్యులతో పాటు విద్యుత్ అధికారులు పోలీస్ సిబ్బంది భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మేడారంలో రూ.200 కోట్ల స్కాం..

## పూజారి కొడుకు ప్రమాదానికి మంత్రి సీతక్కదే బాధ్యత..

- రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి
- సీతక్క, కాంగ్రెస్ సర్కారు వనదేవతలనూ వదల్లేదని ఆగ్రహం
- మంత్రి పొంగులేటితో కలిసి రూ.200 మింగేశారని ఆరోపణ
- మంత్రుల అవినీతికి బాలుడు కాళ్లు విరిగిపోయాయని మండిపాటు



**డీ డీ 9 వార్త, ములుగు :**

మేడారం సమ్మక్క, సారలమ్మ అభివృద్ధి పనుల పేరుతో మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల కుంభకోణం చేసిందని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపిం చారు. శతాబ్దాల పాటు నిలిచిపోయే లా పనులు చేస్తున్నామని సర్కారు గొప్పలు చెప్పుకున్నదని.. కానీ.. జాతర పూర్తైన వారం రోజులకే అక్కడ రాతి కట్టడాలు కూలిపోయా యన్నారు. అయినా కూడా సర్కారు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవ డంతో.. ఇప్పుడు ఏకంగా ఆలయ పూజారి రమేష్ కుమారుడు తన కాళ్లను కోల్పోయే పరిస్థితి వచ్చింద న్నారు. రూ.200 కోట్లు మింగేసి.. పూర్తిగా నాణ్యతాలోపంతో పనులు చేశారని మండిపడ్డారు.

సర్కారు అవినీతికి ఏకంగా ఆలయ పూజారి కుమారుడు ప్రాణా పాయంతో కొట్టుమిట్టాడుతున్నా రని అన్నారు. ఈ ఘటనకు మంత్రి సీతక్కే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాలుడికి పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని.. వారి కుటుంబా న్ని కూడా ఆర్థిక ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే.. కమిషన్ల కు ఆశపడి.. అత్యంత దారుణంగా.. నాణ్యతా లోపంతో పనులు చేసి నందుకు.. వనదేవతలను అవమా నించినందుకు.. గిరిజన బిడ్డలకు, యావత్ తెలంగాణ సమాజానికి మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాల న్నారు. అయినదానికి.. కాని దానికి తాను గిరిజన బిడ్డనంటూ సింపథి ప్రయత్నాలు చేసే సీతక్క.. వనదేవ తల గద్దెల నిర్మాణంలో మాత్రం ఆ విషయం మరిచిపోయారని..కేవలం కమిషన్ల గురించే ఆలోచించినట్టు గా అక్కడి పనులు.. ప్రమాదాలను చూస్తే అర్థమవుతోందన్నారు.

నిర్మాణాలు నాణ్యతా లోపంతో ఉన్నాయని.. బీఆర్ఎస్ పార్టీ ముందే హెచ్చరించిందని సతీష్ రెడ్డి అన్నారు. స్వయంగా తమ పార్టీ నాయకులు అక్కడికి వెళ్లి మరీ ప్రపం చానికి చూపించారన్నారు. అయినా కూడా సర్కారు గానీ.. స్వయంగా ఆదివాసీ బిడ్డనని చెప్పుకునే సీతక్క కూడా స్పందించకపోవడం దారు ణమన్నారు. హెచ్చరించిన తర్వాత కూడా నాణ్యతా లోపంపై, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకపో వడంతోనే ఇప్పుడు బాలుడు కాళ్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. మేడారం అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతీ దానికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించే రేవంత్ రెడ్డి.. వెంటనే మేడారం పనులపై సిట్ దర్యాప్తునకు గానీ.. సిట్టింగ్ జడ్జితో గానీ దర్యాప్తునకు ఆదేశించాలన్నా రు. లేకపోతే.. ఈ అవినీతిలో ముఖ్య మంత్రితో సహా.. కేబినెట్ మొత్తానికి భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందన్నారు.



# ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు

- అధ్యక్షుడిగా చంద్రయ్య
- కోశాధికారిగా స్వామిదాస్

**డీ డీ 9 వార్త, ములుగు :**

తేది :26.03.2026 రోజున ములుగు జిల్లా కోర్టు ఆవరణ లో జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బాలుగు చంద్రయ్య, కోశాధికా రిగా బానోత్ స్వామిదాస్ ఎన్ని కయ్యారు. అధ్యక్షులు మరియు కోశాధికారి పదవికి ఎన్నికలు జరిగాయి. మొత్తం 37 ఓట్లు పోలవ్వగా అధ్యక్షులు బాలుగు చంద్రయ్య కు 21 ఓట్లు రాగ, బొల్లి సారంగపాణి కి 16ఓట్లు వచ్చాయి. కోశాధికారి పదవికి బానోత్ స్వామిదాస్ కి 24ఓట్లు రాగ, ఓ. రాజేందర్ కి 13ఓట్లు వచ్చాయి. బానోత్ స్వామిదాస్ వరసగా మూడవ సారి కోశాధి కారి ఎన్నికయ్యారు.ఏకగ్రీవం గా ఎన్నికైనా వాటిలో ప్రధాన కార్యదర్శిగా కొండి రవీందర్, ఉపాధ్యక్షులుగా రంగోజు బిక్షప తి,జాయింట్ సెక్రటరీ గా రాచర్ల రాజ్ కుమార్,లేడీ జాయింట్ సెక్రటరీ గా బి. నవత, ఈ సి మెంబర్లు గా రంగోజు సూర్యం, ఎండీ. మన్సూర్ అలీ, జి. అరుణ్ కుమార్, డి. సంజీవ, సుదర్శన్, పి. అర్చన, కె. సుస్మిత లను ఎన్ను కోవడం జరిగింది.



# సీతారాముల కళ్యాణ మహోత్స వంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

**గోవిందరావుపేట, మార్చి 27( డి డి 9 వార్త )**

శుక్రవారంగోవిందరావు పేట, చల్వాయి, పసర గ్రామాల రామాలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వైభవోత్సవంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొని స్వామి వార్ల ఆశీర్వా దాలు పొందారు. సీతారా ముల కళ్యాణం సందర్భంగా ఆలయాలు భక్తజనాలతో కిట కిటలాడగా, కళ్యాణ వేడుకలు కనులపండువగా సాగాయి. సీతమ్మ తల్లి – రామయ్య తండ్రి వివాహ దృశ్యం భక్తులను మం త్రముగ్ధులను చేసింది. ఈ సం దర్భంగా అశోక్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించే వేడుక సీతారాముల కళ్యాణ మని అన్నారు. సీతారాముల దాంపత్యం సమాజానికి ఆదర్శ మని, పరస్పర గౌరవం, అన్యో న్యతతో జీవించే విధానాన్ని ఆ జంట ప్రపంచానికి చూపిందని



పేర్కొన్నారు. వారి ఆశీర్వాదాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలందరికీ శ్రీ రామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ,పస్రా ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి, పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమాను లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీరామ్ పతి – కోట కాలువ రైతులకు సాగునీరు అందించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్

**గోవిందరావుపేట, మార్చి 27( డి డి 9 వార్త )**

లక్ష్మవరం చెరువు పారకమైన రంగాపురం కోట శ్రీరామపతి కాల్వ పరిధిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రబీ సీజన్‌లో రెండో పంట కోసం సుమారు 6,150 ఎకరాలకు లక్ష్మవరం నీటిని కేటాయించినప్పటికీ, కాలువల పూడిక తొలగింపులో నిర్లక్ష్యం కారణంగా చివరి పొలాలకు నీరు అందడం లేదన్నారు.

రైతులు ఇప్పటికే పంటలు నాటి రెండు నెలలు గడిచినా, కాలువలు శుభ్రం చేయకపోవడంతో నీటి సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. పరిస్థితి దారుణంగా మారడంతో రైతులే ఎకరాకు రూ.500 నుంచి రూ.1000 వరకు ఖర్చు చేసి కాలువల పూడికను తొలగించుకుంటున్నారని పేర్కొన్నారు.

ఇదే సమయంలో, శ్రీరామపతి కాల్వ కింద అక్రమంగా సుమారు 100 మోటార్ల ద్వారా 500 ఎకరాలకు పైగా సాగు జరుగుతుందని ఆరోపించారు. చెరువు పర్యవేక్షణలో ఉన్న ఏఈలు, డీఈలు ఈ అక్రమాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

చివరి పారకాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే అధికారులు అక్రమ సాగును అరికట్టి కాలువల పూడికను తొలగించి చివరి పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పొదిల చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, తీగల ఆదిరెడ్డి, కడారి నాగరాజు, అంబాల మురళి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము భక్తులకు మైనార్టీల మజ్జిగ పంపిణీ.

**డిడి9వార్త / రామగుండం మార్చి 28:**

గోదావరిఖని శ్రీ కోదండ రామాలయం లో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవము నకు వచ్చినటువంటి భక్తులకు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గ మైనారిటీ సెల్ ఇంచార్జ్ అబ్దుల్ గఫూర్, పెద్దపెల్లి జిల్లా మైనార్టీ కార్యదర్శి తాజుద్దీన్ బాబా మహమ్మద్ అడ్వకేట్ ఖజానాజి ముద్దీన్ సీనియర్ నాయకులు,

కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం డి మోబిన్ గారి ఆధ్వర్యంలో భక్తులకు చల్లటి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మైనార్టీలో మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అని అన్ని మతాలు కులాలు కలిసి ఉంటేనే ప్రపంచ శాంతి అని అందరు సుఖసంతోషాలతో ఉండాలని సోదర భావంతో మెలగాలని ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా ఒకరికొకరు సహాయం చేసుకోవాలని ప్రతి మతం యొక్క సారాంశం అని దీనినే మన రామగుండంలో మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అమలు చేస్తూ అన్ని మతాల వారికి సమానంగా అవకాశాలను కల్పిస్తూ అందరి అభివృద్ధి కోసం పని చేస్తూ రామగుండం నియోజకవర్గం ముందు భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షఫీ ఫుర్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసిల హక్కుల యోధుడు కుంజ రాము

- **ఆదివాసి లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపకుడు**
- **అడవి బిడ్డల రక్షకుడిగా సేవలందించిన రాము**

**డి డి 9 వార్త, ములుగు :**

ఆదివాసి లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపక (ఏ ఎల్ టీ) అధ్యక్షులు కుంజ రాము ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్లపల్లి గ్రామం నిరుపేద ఆదివాసి కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుండే జనశక్తి పార్టీలో చేరి ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నడిపి అజ్ఞాత జీవితాన్ని గడిపారు. ఆదివాసీల హక్కుల కోసం అభ్యున్నతి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కుంజ రాము మార్చి 27న జరిగిన పోలీసుల కాల్పుల్లో మరణించాడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సేవలందిస్తున్న డాక్టర్ ధనసరి అనసూయ అలియాస్ సీతక్క కుంజ రాము భార్య. అజ్ఞాత జీవితంలో నక్సలైట్ పార్టీలో ఇద్దరు కలిసి పని చేయడం జరిగింది. ఆ తర్వాత సీతక్క పార్టీ వీడి జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. రాము మాత్రం జనశక్తి పార్టీలోనే ఉంటూ పార్టీలో ఏర్పడే సంక్షోభంతో ఆయన ఆదివాసి లిబరేషన్ టైగర్స్ పేరుతో పార్టీని స్థాపించి ఆదివాసీల హక్కుల కోసం పేద ప్రజల పక్షాన పోరాటాలు జరిపారు. ఆదివాసీల అభ్యున్నతి కోసం జనశక్తి పార్టీలో దళసభ్యులు



నుంచి దలకమాండర్ గా ఎదిగిన ఆదివాసి ముద్దుబిడ్డ రాము ఆదివాసీలతో పాటు ఆదివాసి నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర పోరాటం చేశారు. జనశక్తి పార్టీలో అంచలంచెలుగా ఎదిగిన రాము ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంలో ప్రభుత్వం తీవ్రంగా అతడిని నిర్బంధించడం జరిగింది. విప్లవోద్యమంలో ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించి ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు ఆదివాసీలకు, నల్లమలలో చెంచు బిడ్డలకు అండగా నిలిచాడు. 2024 సెప్టెంబర్ 30 న ఆదివాసి లిబరేషన్ టైగర్స్ సంస్థను స్థాపించడం జరిగింది. 2005 మార్చి 17న అమరుడు అయ్యాడు జనశక్తి పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగిన రాము ఆ పార్టీలో ఏర్పడ్డ సంక్షోభం కారణంగా పార్టీ నుండి బయటికి వచ్చి ఏఎల్టిని స్థాపించాడు. తుపాకులు వీడనాడి సంప్రదాయ బద్ధమైన విల్లములు, బాణాలు చేతబట్టి పోరాటాలు నిర్వహించాడు. ఎన్నో ప్రజా ఉద్యమాలు పోరాటాలు చేపట్టిన రామన్న ఓ ద్రోహి ఇచ్చిన సమాచారంతో 2005 మార్చి 27న పోలీసుల తూటాలకు బలైపోయాడు.

# మోకాళ్ళపల్లిలో ఘనంగా రాము వర్ధంతి

- **హాజరైన మంత్రి సీతక్క**

**డి డి 9 వార్త, ములుగు :**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాలపల్లి గ్రామంలో ఆదివాసి లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకుడు కుంజా రాము గారి 22వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, వారి కుమారుడు కుంజా సూర్య కుటుంబ సభ్యులతో కలిసి కుంజా రాము గారి స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. కుంజా రాము ఆదివాసి హక్కుల కోసం చేసిన పోరాటం, ఆయన త్యాగాలు, సమాజ అభ్యున్నతికి చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు కుటుంబ



సభ్యులు పేర్కొన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, అభిమానులు పాల్గొని కుంజా రాము కి శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీరామనవమి సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**డిడి9వార్త / రామగుండం మార్చి 28:**

రామగుండం నియోజకవర్గం లో ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కోదండ రామాలయం గుడి వద్ద సింగరేణి ఏరియా ఆసుపత్రి ముందు ఫ్రిన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ మరియు మంచినీళ్ల పంపిణీ చేశారు.ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రౌతు గణేష్ కోలేటి విశాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది రౌత్ గణేష్ మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రజలకు ఎల్లప్పుడూ తోడుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మీస వికాస్, హనుమాన్ల వెంకటేష్ ,రిషిక్ మార్క్ ఆశిత్ ,పవన్, అక్షయ్ ,బన్నీ ,బబ్లు ,అభిలాష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.అందరికి శ్రీరామ



నవమి శుభాకాంక్షలు ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారు మరి ఇంకెనో సేవాకార్యక్రమాలు చేయాలని మీస వికాస్ తెలిపారు..

## కళ్యాణం కమనీయం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**డిడి9వార్త / రామగుండం మార్చి 28:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని పట్టణంలోని కాకతీయ నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో భద్రాచలంలో మాదిరిగానే గత 17 సంవత్సరాల నుంచి ఈ సంవత్సరంతో 18వ సంవత్సరం 18 శక్తి పీఠాల మాదిరిగానే ఆలయ ప్రధాన అర్చకులు బూర్ల గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అభిజిత్ లగ్న మూర్తన అంగరంగ వైభవంగా కన్నుల పండుగ శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు,ఆలయ ప్రధాన అర్చకులతో పాటు నూతి అంబాదాసు నెల్లి లక్ష్మీనారాయణ పవనశర్మ ఆదెపు శ్రీరాములు చాణక్య శర్మ బండారి రాజమల్లు శ్రీరాముల శర్మ, తదితర వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు వేలాది మంది భక్తులు పాల్గొని వారి ముక్కులను ఆ సీతారాముల సాక్షిగా మొక్కుకున్నారు, వారి కుటుంబాలు పిల్లాపాపలు వారి గ్రామాలు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో సకల జీవులు సకల ప్రాణులు సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ఆ సీతారాముల కళ్యాణం సాక్షిగా వారి వారి మొక్కులను మొక్కుకున్నారు, ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు దాట్ల జేమ్స్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్, బారసాయి నాయకులు నీరటి శ్రీనివాస్, గొర్రె నర్సింగరావు, మొలుగూరి మహేష్,కాకతీయ నగర్ బస్తీ వాసులు ఉప్పరి మల్లమ్మ ఆగయ్య, గొర్రె రామచందర్. తదితరులు పాల్గొన్నారు.





## మంగపేట మండలంలో వైభవోపేతంగా

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**మంగపేట, మార్చి 27 డీడీ 9 వార్త**

అధ్యాత్మికత వెల్లివిరిసిన వేళ.. వేద మంత్రోచ్ఛారణల నడుమ మంగపేట మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు, ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు మండల నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చారు. సీతారాముల పవిత్ర బంధాన్ని కళ్లకు కట్టినట్లుగా నిర్వహించిన ఈ క్రతువు భక్తులలో భక్తి పారవశ్యాన్ని నింపింది.

**శోభాయమానంగా ఎదుర్కోలు ఉత్సవం**

గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలు మరియు విశేష ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, భజన కీర్తనల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పెళ్లి కుమారుడి తరపు వారు, పెళ్లి కుమార్తె తరపు వారు పరస్పరం ఎదురుపడి జరుపుకున్న ఎదుర్కోలు ఉత్సవం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు చేసిన కోలాట ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.

**లోక కల్యాణార్థం.. జీలకర్ర బెల్లం**

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ ఘట్టాలను నిర్వహించారు. సీతమ్మ వారు, రామచంద్రమూర్తుల శిరస్సుపై ముత్యాల తలంబ్రాలు పోసే ఘట్టంలో భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో చెరుపల్లి పురవీధులు మారుమోగాయి. లోక కల్యాణం కోసం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ పురోహితులు ఈ క్రతువును దిగ్విజయంగా పూర్తి చేశారు. స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు పులకించిపోయారు.

**భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ**

కళ్యాణ వేడుక అనంతరం భక్తులకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని వడ్డించి ఆతిథ్యాన్ని చాటుకున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మజ్జిగ మరియు చల్లని తాగునీరు పంపిణీ చేశారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

**పల్లె ముంగిట భక్తి పారవశ్యం**

గ్రామం మొత్తం రామనామ స్మరణతో పులకించిపోయింది. ప్రతి ఇంటి ముంగిటా రంగురంగుల ముగ్గులు, మామిడి ఆకుల తోరణాలతో గ్రామం కొత్త పెళ్లికూతురిలా ముస్తాబైంది. స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

**నిరంతర భజనలు - సాంస్కృతిక సందడి**

కళ్యాణ వేదిక వద్ద స్థానిక భజన బృందాలు ఆలపించిన కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. రామాయణం ఘట్టాల ప్రవచనాలు ఆధ్యాత్మిక పరిమళాన్ని వెదజల్లాయి. పండుగ వాతావరణం ఉట్టిపడేలా గ్రామ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశాయి.

## ఆర్.జి.1 ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**డిడి9వార్త / రామగుండం మార్చి 28:**

అంతర్జాతీయ వుహిళా దినోత్సవమును పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి మరియు లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో బంగ్లోస్ ఏరియా పార్కు నందు నిన్న రాత్రి తేది.26.03.2026 గురువారం రోజున అట్టహాసంగా ఆర్జీ.1 సేవా సమితి అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిదులుగా స్థానిక యం.యల్.ఎ రామగుండం నియోజకవర్గ సతీమణి మనాలి టాకూర్ మరియు రామగుండం మున్సిఫల్ కమిషనర్ జె. అరుణశ్రీ, (ఐఏఎస్ ) మరియు కమిషనర్ ఆఫ్ పోలిస్ సతిమతి డాక్టర్ త్రిప్తిజా, ఆర్జీ.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ గారు మరియు ఆర్జీ.2 ఏరియా సేవా అధ్యక్షురాలు వనజ వెంకటయ్య పాల్గొని మొదట జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించడము జరిగినది. ఈ సందర్భముగా రామగుండం మున్సిఫల్ కమిషనర్ జె. అరుణశ్రీ, (ఐఏఎస్ ) మాట్లడుతూ మా కుటుంబములో ముగ్గురము అమ్మయిలము అయిన కుడా మాకు ఎంతో స్వేచ్ఛా స్వాతంత్ర్యము ద్వారా మా అమ్మగారు గొప్పగా తీర్చిదిద్ది ఉన్నతంగా ఈరోజు ఉన్నందుకు ఎంతో గర్వ కారణంగా ఉన్నదని ఇక్కడి వారికి స్వయం ఉపాది కొరకు సింగరేణి సేవా సమితి తోడ్పాటు అందిస్తున్నదాని దీనిని అందరు సద్వినియోగాపర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అథితి మనాలి టాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో ఎన్నో ఏరియాల ప్రజల యొక్క కష్టాలూ గమనించాను అని ఎక్కడ లేని విధంగా సింగరేణి సేవా సమితి ద్వారా అర్జి.1 సేవా అద్యక్షురాలు ఇక్కడ ఉన్న మహిళలకు వివిధ శిక్షణలు ఇస్తూ వారిలోని నైపుణ్యాన్ని బయటికి తీస్తూ వారికి సహకరిస్తూ వారిలో మనోస్తైర్యం నింపుతూ స్వయం ఉపాది కలిపిస్తున్నారని కొనియాడారు. ఒక మహిళకు అవకాశం ఇస్తే ఆకాశాన్ని కూడా హద్దుగా చేసుకొని ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు. ఆలాగే సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ మాట్లడుతూ స్త్రీలు తల్లిగా చెల్లిగా భార్యగా వివిధ భాద్యతలు పోషిస్తూ వారి పిల్లలను తీర్చి దిద్దుతూ ఉన్నతంగా ఎదుగుటకు ఇలా.. రకరకాలగా పోషించుతూ.. సమన్వయముతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ.. అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ... అక్షయపాత్రలా అందరికీ అన్ని అందిస్తున్న స్త్రీమూర్తులందరికీ వందనం తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని. పస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్నీ రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సేవా సభ్యులు మరియు లేడిస్ క్లబ్ అద్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ హోదాలలో సేవలందించిన మహిళలకు మియు ముఖ్య అథితులకు సన్మానం చేసి బొకేలు మరియు బహుమతులు అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమములో సి.ఎం.ఓ.ఐ ప్రసిడెంట్ బి.మల్లేశం, యస్.ఓ.టు.జియం చంద్ర శేఖర్ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ హన్మంతరావు, సేవా సెక్రటరీ బీనాసింగ్, జాయింట్ సెక్రటరీ రజిత, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష చంద్ర శేఖర్, మరియు సేవా శిక్షకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.






## శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్

**డిడి9వార్త / రామగుండం మార్చి 28:**

అంతర్గాం మండలంలోని టి టి ఎస్,అంతర్గం, గోలివాడ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతదేవి శ్రీ రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి అవసరమైన చీర, సార, పుస్తె మట్టెలు మరియు ఇతర బట్టలను దేవాలయానికి అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## జగ్గన్న పేట లో రాము 22వ వర్ధంతి

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా, ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో కామ్రేడ్ కుంజా రాము 22వ వర్థంతి కార్యక్రమం గౌరవప్రదంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క తల్లిదండ్రులు సమ్మక్క, సమ్మయ్యలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు కుంజ రాము చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆదివాసి మరియు పేద ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంజ రాముకి తమ నివాళులు అర్పించారు.

## భక్తిపారవశ్యంలో సాలూర

- **ఒంటి హనుమాన్ సన్నిధిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు**
- **అంగరంగ వైభవంగా శోభయాత్ర**



**బోధన్, నిజామాబాద్ జిల్లా 27 మార్చి (డీడీ9 వార్త) :**

సాలూర మండలంలోని ఒంటి హనుమాన్ మందిరం శ్రీరామ నామ స్మరణతో మారుమోగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ ప్రాంగణంలో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని పాటిస్తూ, ఈ ఏడాది కూడా నిర్వాహకులు ఏర్పాట్లను ఘనంగా చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన శ్రీరామ రథయాత్ర కనులపండువగా సాగింది. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల మధ్య రాముని శోభయాత్ర పురవీధుల్లో వైభవంగా సాగింది. ఈ వేడుకల్లో సాలూర మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమం దిగ్విజయంగా ముగియడంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.



## పి వి కాలనీ సి ఈ ఆర్ క్లబ్ లో త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి..

- **ఏరియా ఎస్ ఓ 2 జి ఎం బి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసిన టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు.మార్చి 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం ప్రాంగణంలో కార్మికులు,వారి కుటుంబసభ్యుల సంక్షేమం ,వినోద అవసరాలతో పాటు కార్మిక కుటుంబాల్లో ఐక్యత పెంపుదల కోసం ఏర్పాటుచేసిన సి ఈ అర్ క్లబ్ కు మెరుగైన సౌకర్యాలు,అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచాలని కోరుతూ యస్ ఓ టు జి ఎం బి శ్రీనివాసచారి కి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు శుక్రవారం నాడు వినతిపత్రాన్ని అందించారు.గడిచిన ఆరు నెలలకు పైగా క్లబ్ నందు తాగునీటి సరఫరా లేకపోవడం వల్ల క్లబ్ సేవలకు వచ్చే కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలియచేశారు. వేసవి కాలం దృష్ట్యా క్లబ్ నందుతాగునీటి ఫ్రిజ్ లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. కార్మికుల సంక్షేమం మరియు వినోద అవసరాల మేర యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి ఇటీవల సి ఈ అర్ క్లబ్ మరమ్మతులు చేపట్టి అత్యంత అధునాతంగా తీర్చిదిద్దడం జరగడంతో క్లబ్ కు సందర్శకుల రద్దీ కూడా రోజు రోజుకు పెరుగుతుందని దానికి అనుగుణంగా క్లబ్ లో సౌకర్యాలు కూడా మెరుగు పరచడం లో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలియ చేశారు. ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకునేందుకు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు భద్రాద్రి స్టేడియం కు తెల్లవారుజాము తో పాటు, సాయంత్రవేళల్లో కూడా వాకింగ్ కు వస్తున్నారని వారందరి సౌకర్యార్థం స్టేడియంలో లైటింగ్ కాంతి పెంచడానికి అదనపు లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమం లో నాయకులు బంగారి పవన్ కుమార్,మస్తాన్ జంగం రాజ్ కుమార్, పి కె నాగరాజు, దాసు మల్ల ప్రవీణ్ కుమార్, కమటం పరమేష్ కుమార్, బొద్దుల ప్రవీణ్ కుమార్,సర్వేయర్ నరేష్,కళ్యాణ్ కుమార్,మాలోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక శోభితం.. సీతారాముల కల్యాణం

**నిజామాబాద్ జిల్లా 27 మార్చి (డీడీ9 వార్త) :**

భీంగల్ పట్టణంలోని మోక్షానంద ఆశ్రమం (వాగుగడ్డ) శుక్రవారం ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమ సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణ క్రతువును కనులారా వీక్షించారు. భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాల సమర్పణ కల్యాణోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. వేద పండితులు రఘు పంతులు, ధనుంజయ, మురళి పంతుల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం సాగింది. హోమాలు, ప్రత్యేక పూజలు ఆశ్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. ఈ వేడుకలో రాజకీయ నాయకులు ముత్యాల సునీల్ కుమార్, మానాల మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సింగరేణి సంస్థ రక్షణ కార్మిక హక్కుల పరిరక్షణ ఏ ఐ టి యు సి ధ్యేయం..

- **మణుగూరులో సింగరేణి సేవ్ జాత విజయవంతం.**

**మణుగూరు.మార్చి 27 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు ఎఐటియుసి రాజీలేని పోరాటం చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ AITUC అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ కొమిరి రాజ్ కుమార్ అన్నారు. సేవ్ సింగరేణి జాతాలో భాగంగా నేడు మణుగూరు లోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ల వద్ద గేట్ మీటింగ్ ల ద్వారా కేంద్ర నాయకత్వం సింగరేణిలోని వాస్తవ పరిస్థితులు, సింగరేణి సంస్థ పరిరక్షణకు ఏఐటీయూసీ చేస్తున్న పోరాటాలను కార్మికులకు వివరించారు

సింగరేణి సంస్థ లో రాజకీయ జోక్యం ఎక్కువ అయిపోయిందని అన్నారు.సంస్థ ఆర్థిక అభివృద్ధి, మనుగడ ప్రశ్నార్థకం అయ్యే పరిస్థితి వచ్చిందని అన్నారు,

సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తర్వాత యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశాలలో అనేక సమస్యలపై ఒప్పందం చేయడం జరిగిందని యాజమాన్యం అంగీకరించిదని కానీ వాటిని అమలు చేయకుండా అమలుకు సర్కులర్ ఇవ్వకుండా తాత్సర్యం చేస్తుందని వెంటనే సర్కులర్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు

సింగరేణిలో ప్రస్తుతం ఉన్న గనులు కొంతకాలం వరకే ఉంటాయని కొత్త ప్రాజెక్టు రాకపోతే సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకమైన పరిస్థితి ఉందని అన్నారు.

మణుగూరు pk ఓసి ఎక్స్టెన్షన్

తాడిచర్ల 2, jk 5 ఎక్స్టెన్షన్, గోలేటి ఓసి, మాదారం వసులను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన 51000వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు,

సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు,

సింగరేణిలో అధికారులకు చెల్లించే విధంగా ఫెరాక్స్ ఇన్కమ్ టాక్స్ కంపెనీ చెల్లించాలని అన్నారు,

కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని అన్నారు,

కార్మికుడు సహజ మరణం పొందితే ఇచ్చే పరిహారాన్ని

25 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు, సింగరేణిలో ట్రాన్స్ఫర్ పాలసీని రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు, డిస్మిస్ కి గురైన కార్మికులను వయో పరిమితి లేకుండా మస్టర్ల నిబంధనలను సడలించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అన్నారు, మారు పేర్లు, పుట్టిన తేదీ మరియు ఇంటి పేరు మార్పు వంటి కేసులను పరిష్కరించి వారసులకు ఉద్యోగం కల్పించాలని కోరారు, N1 ప్లేడే విధానాన్ని రద్దు చేయాలని, అన్ని డిజిగ్నేషన్లో కేడర్ స్కీం లను సమీక్షించి సవరించాలని,

మైనింగ్, E&M సూపర్వైజర్లు, టెక్నీషియన్లకు మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, విజిలెన్స్ కేసుల్లో విచారణలో ఉన్న డిపెండెంట్ లకు క్లియరెన్స్ చేయాలని, సింగరేణి కార్మికులకు హైదరాబాదులో

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని,

ఉత్పత్తి ఉత్పాదకత పెంపుకై

సింగరేణి కార్మికులకు ఉత్పత్తి ఆధారిత ఇన్సెంటివ్ తీసుకొని రావాలని అన్నారు.

సింగరేణిలో టెండర్ల లలో

జరిగిన అవకతవకలపై

అవినీతి కార్యక్రమాలపై

విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు ఏఐటీయూసీ రాజీ లేని పోరాటం కొనసాగిస్తుందని

కార్మికులందరూ ఈ పోరాటంలో పాల్గొని సంస్థ రక్షణకు, కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం చైతన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు,

సేవ్ సింగరేణి జాతాలో భాగంగా మార్చి 30వ తేదీన

కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం, వంట వార్పు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం, మేనేజ్మెంట్

వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఏప్రిల్ నెలలో సింగరేణి సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలను పిలిచి కార్మిక వర్గం అంతా ఒకటే తాటిపైకి వచ్చి ఐక్య పోరాటాల ద్వారా

ఈ సింగరేణిని రక్షించుకుంటామని అన్నారు.

ఈ సమావేశాలలో ఎఐటియుసి

డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు వైవి రావు, ముష్కి సమ్మయ్య, వీరభద్రరావు, ఎల్లయ్య గౌడ్, ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి

కామ్రేడ్ వై రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఎంవి రామనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ట్రెజరర్ పుల్లారావు ,ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆధర్ల సురేందర్, గోలి గంగాధర్ రావు, బి సురేందర్ రావు, ఆడెపు రాజశేఖర్,

CPI పార్టీ నాయకులు

సరడ్డి పుల్లా రెడ్డి, దుర్గ్యాల సుధాకర్, గడ్డం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి

పిట్ సెక్రటరీలు

కుమారస్వామి, గుంపెన శ్రీనివాసరావు, సాయి ప్రకాష్ చారి, ఈసం శ్రీనివాసరావు, బి రవి కుమార్ , రత్నం శివ మరియు జానకి ప్రసాద్, దండు విజయ్, చొప్ప సుధాకర్, ఇమాముద్దీన్, నాగరాజు, శివ,T నారాయణ,

తదితరులు పాల్గొన్నారు.

# మే 1 న నాంచారమ్మ జాతర

- **వారం రోజులపాటు వేడుకలు**
- **జాతర తేదీలను ప్రకటించిన ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవంగా నిర్వహించబడే ఎరుకల నాంచారమ్మ జాతర ఈ ఏడాది మే 1న వైభవంగా నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ప్రకటించారు. శుక్రవారం మండలంలోని రామానుజాపూర్ పరిధిలో నాంచారమ్మ జాతర నిర్వహించేందుకు ముందస్తుగా ఆలయాన్ని శుద్ధి చేశారు. పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు మాట్లాడారు. తెలుగు జాతిని ఏకం చేసి పరిపాలించిన కాకతీయుల కాలంలో రామప్ప దేవాలయం తో పాటు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల్లో 800 సంవత్సరాల క్రితం ఎరుకల నాంచారమ్మ (పంచ కూటాలయం) దేవాలయం నిర్మించబడిందన్నారు. 2018 ఏప్రిల్ 29న మొదటిసారి నాంచారమ్మ జాతరను నిర్వహించామన్నారు. నాలుగు రాష్ట్రాల నుంచి జాతరకు భక్తులు తరలిస్తారని చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా వచ్చే భక్తుల కోసం అధికారుల సహకారంతో అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. నాంచారమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటాయని అన్నారు. ఈసారి జాతరకు అధికారులు, ప్రజాప్రతినిధులను అన్ని జిల్లాల నాయకులు ఆహ్వానించాలని కోరారు. జాతర విజయవంతం కోసం అధికారులతో పాటు స్థానికులు సహకరించాలని లోకిని రాజు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాటి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లాస్వామి, వరంగల్ నాయకులు పోనీ సదానందం, స్వామి, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మేడ బంగారయ్య, ములుగు జిల్లా యూత్ నాయకులు సాగర్, ములుగు జిల్లా నాయకులు రాంబాబు, కింసారం రాజు, కేతిరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రాములోరి కళ్యాణం..

- ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు
- అశేషంగా తరలివచ్చిన భక్తజనం



**డీ డీ 9 వార్త, ములుగు :**
శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం జిల్లా వ్యాప్తంగా కన్నులపండుగా జరిగింది. ప్రధాన ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు సీతారాములకు చెరోవైపు ఉండి పెళ్లి తంతు నిర్వహించారు. ములుగులోని ఎస్బీఐ రోడ్డులో గల కోదండ రామాలయంతోపాటు హనుమాన్ నగర్ లోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం(శ్రీక్షేత్రం)లో శ్రీరాముడు, సీతమ్మతల్లి పెండ్లికొడుకు, పెండ్లికూతురులా ముస్తాబు చేసి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపించారు. వేదపండితులు పొడిశెట్టి శేషాచార్యులు, డాక్టర్ సముద్రాల శ్రీనివాసాచార్యుల వేద మంత్రోత్సాల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరాం, సీతాసమేత రామచంద్ర స్వామీకి జై అంటూ భక్తులు నినాదాలు చేశారు. అనంతరం బెల్లం పానకం, పప్పు పంపిణీ చేశారు. ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ములుగు వీధుల్లో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్షేత్రం ఆలయ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ , మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పులు చంద్రకళ భిక్షపతి, కౌన్సిలర్లు గండ్రకోట వాణి, బైకాని అనూష, బైకాని సునీత , రేసోజు పద్మ,గుంటోజు పావని, ఆలయ కమిటీ సభ్యులు కొత్తపల్లి బాబురావు, ఓదెల రమేష్ డాక్టర్ సుతారి సతీష్, సల్వాల శ్రీను, ఒజ్జల లింగన్న, బైకాని సాగర్ , గంధం విజేందర్, మహేందర్, యిమ్మడి రాకేష్ యాదవ్ , నూనె భిక్షపతి, ఇమ్మడి రమేష్, కొత్తకొండ రమేష్, కాపిడి ప్రభాకర్ , గౌర్రె అంకుసు , శీలం వేణు, నన్నే వేణ లింగన్న, సుర రఘు, బైకానీ రాజశేఖర్ ,భూషవేన రమేష్, నరిగే చంద్రమౌళి,గుండె వేన రమేష్, గుర్రం సాయి, దిడ్డి రాజకుమార్, అక్కినపల్లి ఓం ప్రకాష్,జల్ల కొమురయ్య,సూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా రామాలయంలో కన్నులపండువగా సీతారాముల కళ్యాణం

- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన కవిత దంపతులు







**నిజామాబాద్ జిల్లా 27 మార్చి (డీడీ9 వార్త) :**
నిజామాబాద్ నగరంలోని చారిత్రక ఖిల్లా రఘునాథ ఆలయం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. లోకకళ్యాణార్థం నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణోత్సవం కన్నులపండువగా సాగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో భారత్ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, దేవనపల్లి అనిల్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సాగిన ఈ వేడుకలో కవిత దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కళ్యాణ ఘట్టాన్ని వీక్షించేందుకు నగరంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఖిల్లా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కళ్యాణోత్సవం అనంతరం కవిత దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీతారాముల కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా నాయకులు అంబాటి శ్రీనివాస్ గౌడ్, కరిపే రాజు, ఇరుమల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ సమాజం సమైక్యం కావాలి

- సాలూరలో 'హిందూ సమ్మేళనం' కరపత్రాల ఆవిష్కరణ

**బోధన్, నిజామాబాద్ జిల్లా 27 మార్చి (డీడీ9 వార్త) :**
హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల వేళ హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని నిజామాబాద్ జిల్లాలో సాలూర మండల హిందూ సమ్మేళనం అధ్యక్షులు ముట్టెన్ ప్రకాశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలోని పురాతన ఒంటి హనుమాన్ మందిరం వద్ద వచ్చే నెల 5న నిర్వహించ తలపెట్టిన 'హిందూ సమ్మేళనం' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముట్టెన్ ప్రకాశ్ మాట్లాడుతూ.. భారతదేశానికి ఆత్మ వంటిదైన హిందూ సంస్కృతిని, ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి హిందూ బంధువు బాధ్యత అని పేర్కొన్నారు. సంఘ ప్రయాణంలో వంద ఏళ్ల సఫల కార్యాన్ని సింహావలోకనం చేసుకుంటూ, భవిష్యత్ సాధనా మార్గాన్ని దర్శించేందుకు ఈ సమ్మేళనం వేదిక కానుందని తెలిపారు. కులాలు, ప్రాంతాలు, పార్టీలు ఏవైనా.. 'మనమంతా హిందువులం' అనే భావనతో జీవించినప్పుడే ధర్మాన్ని, ఆలయాలను, ఆడ బిడ్డలను రక్షించుకోగలమని ఉద్ఘాటించారు. వచ్చే నెల 5వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు సాలూర బస్టాండ్ సమీపంలోని రైస్ మిల్ ఆవరణలో జరిగే ఈ సమ్మేళనానికి హున్సా, మంధర్న, ఖాజాపూర్, తగ్గెల్లి తదితర గ్రామాల నుంచి హిందూ బంధువులు కుటుంబ సమేతంగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, భక్తులందరూ పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివకాంత్ పటేల్, వడ్ల దత్తు, మిద్దెల రాజు, లోకప్పగారి లక్ష్మణ్, కండెల సంజీవ్ కుమార్, రత్నెల్లి లింగయ్య, స్వామి గౌడ్, భాస్కర్, ముస్త్యాల దత్త్రాత్రి, గంగయ్య హిందూ సమాజ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ వేదికగా కొత్త రాజకీయ శంఖారావం

- ఏప్రిల్ 25న పార్టీ ప్రకటన
- తెలంగాణ జాగృతి పొలిటికల్ పార్టీగా అవతరణ..
- మేడ్చల్ మునీరాబాద్‌లో భారీ సభ



**నిజామాబాద్ జిల్లా 27 మార్చి (డీడీ9 వార్త) :**
తెలంగాణ రాజకీయ యవనికపై ఒక కొత్త శక్తి ఉద్భవించబోతోంది. సామాజిక తెలంగాణే లక్ష్యంగా, ప్రజల గొంతుకగా నిలిచేందుకు వచ్చే నెల 25వ తేదీన కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా తన సొంత గడ్డ నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఈ కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్ బిడ్డగా, ఈ గడ్డ కోడలిగా ఇక్కడి చారిత్రక వారసత్వాన్ని గుర్తు చేస్తూ, అస్మక జనపదం లాంటి గొప్ప చరిత్ర కలిగిన ఈ ప్రాంతం నుండి పుట్టిన ప్రతి ఆలోచన దేశాన్ని ప్రభావితం చేసిందని ఆమె కొనియాడారు. తెలంగాణ సాధనలో నిజామాబాద్ మట్టి మహిమ ఎంతో ఉందని, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రగతి కోసం మరో పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పడిన పన్నెండేళ్ల తర్వాత కూడా 'నీళ్లు, నిధులు, నియామకాలు' ఆశించిన స్థాయిలో నెరవేరలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాలు, భువనగిరిలో చిన్నారిపై కుక్కల దాడి వంటి ఘటనలు వింటుంటే సామాన్యుడి ప్రాణాలకు భద్రత ఏదని ప్రశ్నించారు. మక్కా సాగు చేసిన రైతులకు మద్దతు ధర అందడం లేదని, దలారీ వ్యవస్థను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మండిపడుతూ, ప్రశ్నించే గొంతుకలు లేకపోవడం వల్లే పాలనలో ఇంత నిర్లక్ష్యం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రభుత్వం మర్చిపోయిన 300 రైతు కుటుంబాలను తెలంగాణ జాగృతి ఆదుకుని నాలుగేళ్ల పాటు పెన్షన్ అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, రాజకీయాలంటే కేవలం అధికారం మాత్రమే కాదని, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమేనని చాటిచెప్పారు.

సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, క్రైస్తవ, సిక్కు సోదరులతో పాటు కార్మికులు, వికలాంగులు, యువత.. ఇలా ప్రతి వర్గానికి ఈ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఒక ఆడబిడ్డగా అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు మేడ్చల్ సమీపంలోని మునీరాబాద్ వద్ద గల అద్వయ కన్వెన్షన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ మరియు పేరు ప్రకటన ఉంటుందని వెల్లడించారు. ఈ లోపు తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాల మేధావులను కలుస్తూ ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని, వారణాసిలో గంగా స్నానం మరియు శివాభిషేకం అనంతరం ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రాజకీయం అనేది రాకెట్ సైన్స్ కాదని, అది మన జీవితాలను ప్రభావితం చేసే అంశమని పేర్కొంటూ యువత, మేధావులు మౌనం వీడి వ్యవస్థలో మార్పు కోసం కదలాలని కవిత పిలుపునిచ్చారు.